JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 328 17 శుక్రవారం జూలై 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

## కరీంనగర్‌లో వైభవంగా శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం

జనసైన్యం సిటి

కరీంనగర్ నగరంలో ఇస్కాన్ మరియు శ్రీ రాధా గోవింద మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. ఈ ఆధ్యాత్మిక వేడుకలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ శ్రీ బండి సంజయ్ కుమార్ తో కలిసి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొని జగన్నాథుని రథాన్ని భక్తులతో కలిసి లాగి రథయాత్రను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, రథంపై కొలువై ఉన్న శ్రీ జగన్నాథ స్వామివారిని దర్శించుకోవడం ప్రతి భక్తుడి జన్మను ధన్యం చేస్తుందని పేర్కొన్నారు. జగన్నాథుని ఆశీస్సులు కరీంనగర్ నగర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. నగరంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో సోదరభావం, సద్భావన, ఆధ్యాత్మిక చైతన్యం మరింత



పెంపొందుతాయని అన్నారు. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, శ్రీ జగన్నాథ రథయాత్ర భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈ మహోత్సవం నగర ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను మరింత పెంపొందిస్తుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణకు ఇస్కాన్ సంస్థ, నిర్వాహకులు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.

ఈ మహోత్సవంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావ్ , కార్పొరేటర్లు, శ్రీ జగన్నాథ రథయాత్ర ఉత్సవ కమిటీ ప్రతినిధులు, డాక్టర్ నరహరి దాస్, కన్న కృష్ణ , డాక్టర్ ఎన్. రాధాకృష్ణ రెడ్డి, డాక్టర్ ఇ. విజయేందర్ రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, కొమురవెల్లి వెంకటేశం, కెప్టెన్ వద్ల మధుసూధన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, ఇస్కాన్ నిర్వాహకులు, వివిధ సంఘాల ప్రతినిధులు మరియు వేలాది మంది భక్తులు పాల్గొని శ్రీ జగన్నాథ స్వామివారి ఆశీస్సులు పొందారు.

## నిర్మించి ఉన్న ఇండ్లను పేదలకు ఎందుకు ఇవ్వడం లేదు

జనసైన్యం సిటి


నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నేడు నిర్మించి ఉన్న ఇండ్లను పేదలకు ఎందుకు ఇవ్వడం లేదు.సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ కాంగ్రెస్ ప్రభుత్వానికి సూటి ప్రశ్న.తీగలగుట్టపల్లి లో పేదలచే ఇండ్ల ఆక్రమణకు సిపిఐ నేతల యత్నం అడ్డుకున్న పోలీసులు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన పేదలకు ఇవ్వడం కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు ఇవ్వడం లేదని విమర్శించిన కాంగ్రెస్, నిర్మించి ఉన్న ఆ డబుల్ బెడ్ రూం ఇండ్లను అధికారం లో ఉండి కూడా పేదలకు ఎందుకు ఇవ్వడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ సూటి ప్రశ్న వేశారు.

గురువారం సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో తీగలగుట్టపల్లి లో నిర్మించి ఉన్న ఇండిపెండెంట్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల చుట్టూ ఉన్న చెట్లను తొలగించి,గడ్డిని, చెత్తను తీసివేయడానికి,ఇండ్ల చుట్టూ అంతా చదను చేసి ఆక్రమించుకోవడానికి అర్హులైన పేదలను వెంట తీసుకెళ్లి ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు.ఇండ్లలల్లోకి చొచుకెళ్లుతున్న సిపిఐ నేతలను,పేదలను పోలీసులు అరెస్ట్ చేసి కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల




శ్రీనివాస్ మాట్లాడుతూ పాలకులు ఎవరైనా ప్రజా సంక్షేమం కోసం పనిచేసే క్రమంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన పేదలకు సొంతింటి కలను నిజంచేసేందుకు ప్రజల సొమ్ముతో తీగలగుట్టపల్లి ఇండిపెండెంట్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారని,అవి నిర్మించి ఏండ్లు గడుస్తున్నా పేదలకు మాత్రం కేటాయించ లేదని, ఆ ఇండ్లను పేదలకు ఇవ్వాలని గతంలో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాడిందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏండ్లు గడుస్తున్నా నేటికి ఆ ఇండ్లు పేదలకు కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏముందో అర్థం కావడం లేదని,స్థానిక ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అని చూస్తున్నారా లేక పేదలకు ఇస్తే మాకేమస్తదని ఆలోచిస్తున్నారా? ఇప్పటికైనా రాజకీయ లబ్ధి కోసం ఆలోచించకుండా పేదలకు ఇస్తే వారు సంతోషస్తారని శ్రీనివాస్ అన్నారు. చింతకుంటలో కూడా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఉన్నాయని వాటిని అర్హులైన పేదలకు పంపిణీ చేయలేదని, నిర్మించిన ఇండ్లు నిరుపయోగంగా ఉండడంతో అవి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డా మారుతున్నాయని,తీగలగుట్టపల్లి అయితే ఇండిపెండెంట్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మద్యం బాటిళ్లు, పేకాట కార్డులు ఉన్నాయని పేదలకు చెందాల్సిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేకాటకు, మద్యం సేవించడానికి, క్షుద్ర పూజలకు నిలయాలుగా మారాయని, ప్రభుత్వం కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని వెచ్చించి ఇండ్లను నిర్మిస్తే,ప్రభుత్వం ఆ ఇండ్లను అసాంఘిక శక్తుల చేతుల్లో పెట్టినట్లుగా ఉందని,అసాంఘిక కార్యక్రమాలను నిర్వహించుకోవడానికి ప్రభుత్వమే అనుమతించినట్లుగా ఉందని శ్రీనివాస్ విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం,అధికారులు స్పందించి తీగలగుట్ట పల్లిలో,చింతకుంట లో నిర్మించి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పెండలందరికీ పంపిణీ చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పేదలచే ఆక్రమించడానికి వెనకడుగు వేయమని శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కరీంనగర్ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బిర్ల పద్మ, కొట్టె అంజలి, సిపిఐ శాఖ కార్యదర్శులు చెంచల మురళి,కసిబొజుల సంతోష్ చారి,కాల్వ శ్రీనివాస్ యాదవ్,అల్లేపు రాజు, ఓర్సు కొమురయ్య,నాయకులు మ్యాకల రమ్య,బీర్ల స్వాతి,రజిత,రమ,లక్ష్మీ,మల్లిక,ప్రియ తదితరులు పాల్గొన్నారు.



## నాగరాజు శర్మకి జన్మదిన శుభాకాంక్షలు


## 18, 19 న ఆల్ ఇండియా ఓపెన్, జూనియర్ చెస్ పోటీలు




**జనసైన్యం సిటి**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 18, 19 తేదీల్లో స్థానిక వీ కన్వెన్షన్ లో 4వ ఆల్ ఇండియా ఓపెన్, జూనియర్ చెస్ చాంపియన్‌షిప్ -2026 పోటీలను నిర్వహిస్తున్నట్లు పోటీల నిర్వాహకులు, జీనీయస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్ తెలిపారు. గురువారం కరీంనగర్‌లో ఆయన పోటీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మేధస్సుకు పదను పెట్టే చెస్ క్రీడలో జిల్లా కేంద్రంలో 4వ సారి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు జరుగనున్న ఈ పోటీలను అట్టహాసంగా నిర్వహించడానికి ఏర్పాట్లు కూడా చేసినట్లు తెలిపారు. పోటిల్లో భాగంగా 8 రౌండ్ల పాటు మ్యాచ్‌లు జరుగుతాయని, విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు రూ. లక్ష 25 వేల నగదు పురస్కారాలను, ట్రోఫీలు, మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. పోటిలకు తెలంగాణ లోని పలు జిల్లాలో పాటు పక్క రాష్ట్రాలనుంచి పలువురు క్రీడాకారులు హాజరవుతారని తెలిపారు. పోటీలకు హజరయ్యే క్రీడాకారులకు రెండు రోజుల పాటు ఉచిత బోజన సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. పోటీలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జీనీయస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, టోర్నమెంట్ నిర్వాహకులు సృజన్, రవిచంద్ర అకెనపల్లి నాగరాజు భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు,, తాటిపల్లి సతీష్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ జగదంబ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ శ్రీ ఈటల



**జనసైన్యం సిటి**

హైదరాబాద్: ఆషాఢ మాసం బోనాల పండుగ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని.. తొలిరోజు గురువారం గోల్కొండ కోటలోని శ్రీశ్రీశ్రీ జగదంబ మహంకాళి అమ్మవారిని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ దర్శించుకున్నారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ..

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని కొనియాడారు.వందల సంవత్సరాల సాంప్రదాయం.."వర్షాకాలం ప్రారంభమైన తర్వాత ఆషాఢ మాసంలో.. తెలంగాణ రాష్ట్రంలోనే తొలి బోనాన్ని మన కుమ్మర సమాజం, మన ఆడబిడ్డలు గోల్కొండ అమ్మవారికి సమర్పిస్తారు. ఆ తర్వాతే లష్కర్ బోనాలతో పాటు హైదరాబాద్ నగరంలోని ప్రతి గల్లీలో, ప్రతి ఇంట్లో బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఆ తదుపరి గ్రామీణ ప్రాంతాల్లోనూ బోనాలు సమర్పిస్తారు. వందల సంవత్సరాలుగా ఈ సంప్రదాయం కొనసాగుతోంది." అని ఆయన పేర్కొన్నారు.ప్రజలందరూ అమ్మవారికి బోనం సమర్పించే క్రమంలో.. "అమ్మ.. పిల్లలను, పెద్దలను, మమ్మల్ని చల్లగా చూడు... గొప్పగా జీవించే భాగ్యం కలిగించు" అని వేడుకుంటారని చెప్పారు. మనం నమ్ముకున్న భూతల్లి, వ్యవసాయం, ఇతర వ్యాపారాలు సల్లగా ఉండాలని, సకాలంలో మంచి వర్షాలు కురిసి పాడిపంటలతో తెలంగాణ రాష్ట్రం గొప్పగా అభివృద్ధి చెందాలని ప్రజలు మొక్కులు చెల్లించుకుంటారని వివరించారు.ఎన్ని వందల సంవత్సరాలు గడిచినా, రాబోయే తరాలకు ఈ సంస్కృతిని సజీవంగా అందించే ప్రయత్నంలో భాగమే గోల్కొండ బోనాల జాతర అని కొనియాడారు. ప్రతి సంవత్సరం ఒక కమిటీని వేసుకొని, కుమ్మర సోదరులు, అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ ఆయన బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలను ఆగస్టు 3 లోపు బీఎల్ఓలకు సమర్పించాలి



**జనసైన్యం సిటి**

నగరంలోని ఓటర్లందరూ తమ ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలను ఆగస్టు 3వ తేదీ లోపు సంబంధిత (బీఎల్ఓ) బూత్ లెవల్ అధికారులకు సమర్పించి, తమ ఓటు హక్కును కాపాడుకోవాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (SIR) ప్రక్రియలో భాగంగా యాదగిరి సునీల్ రావు తన ఎన్యుమరేషన్ ఫారాన్ని పూరించి అధికారులకు సమర్పించారు.ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు గారు మాట్లాడుతూ.. ఓటు అనేది రాజ్యాంగం మనకు కల్పించిన ప్రాథమిక హక్కు అని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని గుర్తుచేశారు. మనల్ని పాలించే మరియు పరిపాలన అందించే సరైన నాయకులను ఎన్నుకోవడానికి ఓటు అనేది ప్రతి పౌరుడికి ఒక ఆయుధం లాంటిదని.. ఒకవేళ మనం ఓటు హక్కును కాపాడుకోలేకపోతే, పాలకులను ప్రశ్నించే హక్కును కూడా కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఆగస్టు 3వ తేదీలోపు నగర ప్రజలందరూ తమ పరిధిలోని బీఎల్ఓలను సంప్రదించి, ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిచేసి సమర్పించాలనీ పేర్కొన్నారు. ఎలాంటి తప్పులు లేని, పకడ్బందీ ఓటరు జాబితాను తయారు చేసే ప్రక్రియలో ప్రజలందరూ అధికారులకు పూర్తిగా సహకరించాలన్నారు.. రాజ్యాంగం కల్పించిన ఈ ప్రాథమిక హక్కును ఎవరూ వదులుకోవద్దని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఫారాలను సమర్పించి ఓటరు జాబితా రూపకల్పనలో భాగస్వాములు కావాలని యాదగిరి సునీల్ రావు కోరారు.

## సమృద్ధిగా వర్షాలు కురవాలని వరుణదేవుడిని ప్రార్థించిన కొడిమ్యాల రైతులు.



కొడిమ్యాల, . సైన్యం న్యూస్.

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులకు మంచి పంటలు పండాలని ఆకాంక్షిస్తూ గ్రామంలోని రైతులు గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా కప్పతల్లి ఆట నిర్వహించారు. రైతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు, రైతులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ వీధుల్లో కప్పతల్లి ఆట ఆడుతూ వరుణదేవుడిని ప్రార్థించారు.ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు తొలగి,వ్యవసాయ పనులకు అనుకూలంగా విస్తారంగా వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. రైతులు అదే సమయంలో గ్రామంలోని సార్గమ్మ తల్లి ఆలయం, పోచమ్మ తల్లి ఆలయం, శ్రీ హనుమాన్ దేవాలయం, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయంతో పాటు ఇతర దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, జలాభిషేకాలు నిర్వహించి వరుణదేవుని కరుణ కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.రైతులు మాట్లాడుతూ, సకాలంలో వర్షాలు కురిస్తేనే వ్యవసాయం గాడిన పడుతుందని, అన్నదాతలకు మంచి దిగుబడులు లభించి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు గ్రామ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని వర్షాలు కురవాలని ఏకమనసుతో ప్రార్థించారు.

## కరీంనగర్‌లో హిందూ అమ్మాయిల మిస్సింగ్ కేసులపై వేగవంతంగా విచారణ జరపాలి.

### జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి



**జనసైన్యం సిటి**

కరీంనగర్ లో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో భాగంగా అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలను గుర్తించి వారిని ఎస్.ఐ.ఆర్ లో నమోదు కాకుండా చూడాలని, అలాగే వారి పై కఠినమైన చర్యలు తీసుకోవాలని మరియు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన హిందూ అమ్మాయిల మిస్సింగ్ కేసుల అంశాల పై కూడా జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే చర్యలు చేపట్టే విధంగా ఆదేశాలు జారీ చేయాలని జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ బూత్‌లలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ నిర్వహణలో భాగంగా బీఎల్ఓలకు తగిన భద్రత కల్పించి ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా కరీంనగర్ లో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలను గుర్తించి వారి స్థావరాల పై సమగ్ర తనిఖీలు చేపట్టి అవసరమైన చర్యలు తీసుకునే విధంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో హిందూ అమ్మాయిల మిస్సింగ్ కు సంబంధించి అనేక కేసులు నమోదయ్యాయని, ఈ కేసుల పై కూడా సమగ్ర దర్యాప్తు వేగవంతంగా చేపట్టి బాధిత కుటుంబాలకు తగిన న్యాయం జరిగేలా చూడాలని సీ.పీ గారిని జనసేన పార్టీ పక్షాన బేతి మహేందర్ రెడ్డి కోరారు.

## క్యాబినెట్ సమావేశంలో పీఆర్‌సీని ప్రకటించాలి.



**జనసైన్యం సిటి**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల, పెన్షనర్ల , ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించిన పీఆర్‌సీని తక్షణమే రేపు జరుగు క్యాబినెట్ సమావేశంలో ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు వీ.సా.ఖాద్రీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు రోజు రోజుకు అగమ్యగోచరంగా మారుతున్నాయని పరిష్కరించాలని ఉద్యోగులందరూ సవినయంగా ముఖ్యమంత్రి గారిని విజ్ఞప్తి చేస్తున్నారు. మీరు చేయకపోతే మాకు గత్యంతరం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1-7-2023 నుంచి అమలు చేయాల్సిన పీఆర్సీ 36 నెలలు, మూడు సంవత్సరాలు గడిచినా అతపతా లేకుండా పోయిందని, 36 నెలల గడుస్తున్నా అరణ్య రోదనేనని సర్వత్రా చర్చనీయాంశం అయితుందని అన్నారు. డీఏల బకాయిలు 6 కు చేరుకుంటుంది . హెల్త్ కార్డుల విషయంలో తొందరగా నిర్ణయం తీసుకొని జీతంలో నుంచి 1.5 % కోతలు పెట్టారని గుండెలు బాదుకుంటున్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఇలా ఇబ్బంది పెట్టడం సరికాదని అన్నారు. ప్రభుత్వాలు మారినా ఉద్యోగుల తల రాతలు మారడం లేదని గ్రహణం పట్టినట్లైయిందని వాపోతున్నారు . ఇప్పటికైనా ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి పరిష్కరించి పీఆర్సీ అమలు చేయాలని కోరుతున్నారు. ఉద్యోగ విరమణ పొందిన రోజునే ఉద్యోగుల ప్రయోజనాలు కల్పించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయుల పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు.

## గంగనాల ఆయకట్టు నీటి విడుదల



**జనసైన్యం సిటి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో గోదావరి నది తీరంపైన ఉన్న గంగనాల ఆయకట్టు నీటిని గురువారం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో విడుదల చేశారు.ముందుగా గోదావరి అమ్మకు తెప్ప తిసి మెక్కులు చెల్లించి పుజలు నిర్వహించారు.అనంతరం గేట్ సహాయంతో గ్రామ ప్రజాప్రతినిధులు,అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొని ఆయకట్టుకు కాలువ ధ్వార నీటిని విడుదల చేశారు. గంగనాల ఆయకట్టు క్రింద ఇబ్రహీంపట్నం మండలంలో వేములకుర్తి,యామాపూర్, ఫకీర్ కొండాపూర్, మల్లాపూర్ మండలం లో నడికుట, మొగిలిపేట్, ఓబులపూర్, సంగెం శ్రీరాంపూర్, దాంరాజ్ పల్లి గ్రామల ఆయకట్టుకు నీరుఅందుతోంది. దీంతో దాదాపు 5 వేల ఎకరాల కు సాగునీరు అందుతోంది.రైతులు అయకట్టు క్రింద వానకాలం, వేసవికాలలోఅయకట్టు లో రైతులు పంటలు సాగు చేసుకుంటారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తరి రామనుజం, సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న,అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెళ్ళి మురళి,ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య, అభివృద్ధి కమిటీ ఉపధ్యక్షుడు మెగిలి దెవదాస్,కోశాధికారి అన్నరపు రాజరెడ్డి, రైటర్ పెంట మహేష్ అభివృద్ధి కమిటీ సభ్యులు అంకతి రాజలింగం, కుమ్మరిపెళ్ళి మల్లేశం, పల్లి పెద్దులు,జిల్లా అనందం,అల్లెపు మహేష్, మాలేపు లక్ష్మణ్, సిలివేరి మహేష్, అక్కపెళ్ళి గంగాధర్,కనపర్తి నరేష్, పట్నం నర్సయ్యా, గుడ్ల శ్రావణ్, మగ్గిడి గంగాధర్,లష్కర్ తోకల గణేష్ ,తోకల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి అందని ద్రాక్షే అవుతున్నదా !

ఆచార్య: బుర్ర మధుసూదన్ రెడ్డి

(17 జూలై "ప్రపంచ అంతర్జాతీయ న్యాయ దినోత్సవం" సందర్భంగా)



ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో అశాంతి, అసహనాలు అసాధారణంగా పెరుగుతున్నాయి. యుద్ధాల్లో చిన్నారులు సహితం సమిధలు అవుతున్నారు. మారణహోమాలు యధేచ్ఛగా రెక్కలు విచ్చుకుంటున్నాయి. మానవత్వాలు మంటగలుస్తున్నాయి. ఆకలి కేకలు మిన్నంటుతున్నాయి. మానవ హక్కుల హననాలు నిత్యకృత్యం అవుతున్నాయి. రాజకీయ కీచులాటలు రక్తం చిందుస్తున్నాయి. యుద్ధ నేరాలు పెచ్చరిల్లుతున్నాయి. అంతర్జాతీయంగా న్యాయ దేవత ఒంటరి పోతున్నది. అంతర్జాతీయ న్యాయం దూరపు కొండ వలె కనిపిస్తున్నది. అంతర్జాతీయ న్యాయం అనగా మారణహోమం, మానవాళికా వ్యతిరేకంగా నేరాలు, యుద్ధ నేరాలు, హింస, బలవంతపు కిడ్నాపులు లాంటి తీవ్రమైన నేరాలకు జవాబుదారీతనం పొందడం అని అర్థం చేసుకోవాలి. పలు దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాలు, పలు జాతుల మధ్య కొనసాగుతున్న సంఘర్షణలు ప్రపంచ శాంతికి విఘాతంగా నిలుస్తున్నాయి. యుద్ధాలు నేరాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నాయి. యుద్ధాల్లో జరుగుతున్న అఘాయిత్యాలకు అంతర్జాతీయ పౌర సమాజమే బాధ్యత వహించాలి. న్యాయం కోసం ప్రపంచ మానవాళి గళం విప్పాలి. "ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు (ఐసిసి)" తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, మానవ హక్కులను పునర్ ప్రతిష్టించాలి.

### ప్రపంచ శాంతి స్థాపనకు తీవ్ర విఘాతాలు:

ఉక్రెయిన్, గాజా, ఇరాన్, ఆఫ్రికాల్లో సాధారణ పౌర సమాజం ఆక్రందనాలు హద్దులు దాటుతున్నాయి. ప్రపంచ స్థాయిలో మానవాళి ఎదుర్కొంటున్న ఇలాంటి వేదనలకు అంతర్జాతీయ స్థాయిలో న్యాయం కల్పించడానికి 1998 నుంచి ప్రతి ఏట 17 జూలై రోజున "ప్రపంచ అంతర్జాతీయ న్యాయ దినోత్సవం" లేదా "వరల్డ్ డే ఫర్ ఇంటర్నేషనల్ జస్టిస్"ను పాటించడం జరుగుతున్నది. 17 జూలై 1998న "అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు" స్థాపించబడడంతో దానికి గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం. 2026 ప్రపంచ అంతర్జాతీయ న్యాయ దినోత్సవం ఇతివృత్తంగా "సామాజిక అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం పునరంకితం అవుదాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది. నేటి డిజిటల్ ప్రపంచంలో బహు పాక్షికవాదం, న్యాయ సూత్రాలు పలు సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ ప్రపంచ శాంతి, జవాబుదారీతనం, బాధితులకు హక్కులను కల్పించడం మరో సవాళుగా నిలుస్తున్నది. దేశాల సరిహద్దులు దాటి రాజకీయ ప్రాధాన్యాలను మరిచి సమ న్యాయ కల్పనకు నడుం బిగించాల్సిన సమయం ఆసన్నం అయ్యింది. నేడు సాధారణ పౌరులకు న్యాయం, జవాబుదారీతనం, మానవ హక్కుల పరిరక్షణలు పొందే కనీస హక్కులను వారికి కల్పించాలి. మారణోమం, ఊచకోతల్ని మనందరం నిర్భయంగా వ్యతిరేకించాలి. ఐసిసికి పూర్తి స్వేచ్ఛను కల్పించి సత్వర న్యాయాన్ని సుసాధ్యం చేయాలి. తీవ్రమైన నేరాలను అంతర్జాతీయ న్యాయ స్థానం తీవ్రమైనవిగా భావించాలి.

### ప్రపంచ అంతర్జాతీయ న్యాయ దినోత్సవ కార్యక్రమాలు:

చట్ట పాలన, మానవ హక్కుల రక్షణ, తీవ్రమైన నేరాలకు జవాబుదారీతనం, దురాక్రమణ చర్యలను నివారించడం, మారణహోమాలకు ఐసిసి నిబద్ధతను పునరుద్ఘాటించాలి. అంతర్జాతీయ నేరాలకు పాల్పడిన వ్యక్తులకు తగు శిక్షలు విధించాలి. ప్రపంచ స్థాయిలో శాంతి భద్రతలను కాపాడడం, భవిష్యత్తు దురాగతాలను నివారించడానికి ఐసిసి మెరుగైన పాత్రను నిర్వహించాలి. ప్రపంచ అంతర్జాతీయ న్యాయ దినోత్సవ వేదికగా అవగాహనలు పెంచడం, మానవ హక్కుల పరిరక్షణ సంస్థలకు మద్దతు ఇవ్వడం, సెమినార్లు/కార్యశాలలు నిర్వహించడం, ఐసిసిని బలోపేతం చేయడం, ప్రపంచ న్యాయం కోసం పరితపించడం లాంటివి విధిగా నిర్వహించాలి.

అంతర్జాతీయ న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడం, అమాయక బాధితులకు సత్వర న్యాయం కల్పించడంమారణహోమాలకు అడ్డుకట్ట వేయడం, మానవీతకు పట్టం కట్టడం, మానవాళి శ్రేయస్సుకు గొడుగులు పట్టడం లాంటివి నిరంతరం కొనసాగితేనే ప్రపంచ శాంతి పావురం స్వేచ్ఛగా తిరుగుతుంది.

## శాతవాహనలో విజిలెన్స్ విచారణ ఎదుర్కొంటున్న వారికి పదోన్నతులు నిలిపివేయాలి.



**జనసైన్యం సిటి**

విజిలెన్స్ ఎంక్వయిరీ ఎదుర్కొంటున్న అవినీతి, అక్రమార్కులకు అడ్మినిస్ట్రేటివ్ పదవులు, ఇంక్రిమెంట్స్ మరియు పదోన్నతులు నిలిపివేయాలని శాతవాహన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొ. సతీష్ కుమార్ ని సామాజిక కార్యకర్తలు కోట శ్యామ్ కుమార్ మరియు బెల్లపు కరుణాకర్ లు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, విజిలెన్స్ అండ్ ఇన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ జనరల్‌కి ఇచ్చిన వినతి పత్రాలను మరియు వివిధ దినపత్రికలో వచ్చిన వార్త ప్రచరితాలను కూడా జతచేసి ఇవ్వడం జరిగింది.

శాతవాహన విశ్వవిద్యాలయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఉపకులపతి ప్రొ. మల్లేష్ సంకసాల, మాజీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం. వరప్రసాద్, మాజీ కంట్రోలర్ డా. ఎన్వి శ్రీరంగప్రసాద్, సైన్స్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ అరసాన్ జయంతి, మాజీ ఓ.ఎస్.డి డాక్టర్ వన్నాల రమేష్, మాజీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ పీ. ప్రసాద్ తదితరులపై అనేక అవినీతి, అక్రమాల మీద ఆధారాలతో ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించడం జరిగిందని మీ అందరికి తెలుసు. దీనిపై పూర్తి విచారణ అనంతరం తుది నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరిగింది. విజిలెన్స్ తుది నివేదికపై ప్రభుత్వం చర్యలకు సిఫారసు చేస్తున్న సమయంలో విజిలెన్స్ విచారణ ఎదుర్కొంటున్న ఇట్టి అవినీతి, అక్రమార్కులకు ఎలాంటి పదోన్నతులు, అడ్మినిస్ట్రేటివ్ బాధ్యతలు మరియు ఇంక్రిమెంట్లు ఇవ్వకూడదని తెలియజేస్తున్నాము. ఇలాంటి వ్యక్తుల వల్ల ప్రభుత్వ నిధులు అన్యాక్రాంతము, దుర్వినియోగం అవడం జరుగుతుంది. దీన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత కనీస పౌరుడుగా మనందరికీ ఉన్నదని కోరుతున్నాము. ఒకవేళ ఇచ్చినట్లయితే తర్వాత ప్రభుత్వం తీసుకునే చర్యలకు, యూనివర్సిటీలో జరిగే ఎలాంటి పరిణామాలకైనా వీసీ గారే బాధ్యత వహించాలి.

# రన్నింగ్ కాలమ్

కళ్ళు నెత్తికెక్కినాయని
ఒప్పుకున్న చిన్నోడు
ప్రజలు తప్పుచేశారని
ఇంతక్రితం అన్నోడు

దిద్దుకుంటూ పోతేనే
ఒద్దికైన రాజకీయం
ఓట్లు పడే ఘట్టమే
అసలైన నాటకీయం



-పెనుగొండ
బసవేశ్వర్..

# ఏబీసీ కిడ్స్ ప్లే స్కూల్లో జగన్నాథ రథయాత్ర వేడుకలు







**జనసైన్యం సిటి**

అలకాపురి కాలనీలోని ఏబీసీ కిడ్స్ ప్లే స్కూల్లో జగన్నాథ రథయాత్ర వేడుకలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల పట్ల చిన్నారుల్లో అవగాహన పెంపొందించడంతో పాటు ఆధ్యాత్మిక విలువలను అలవర్చే లక్ష్యంతో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల పూలతో, తోరణాలతో, ఆధ్యాత్మిక అలంకరణలతో అందంగా ముస్తాబు చేయగా, జగన్నాథ స్వామి, బలభద్రుడు, సుభద్రమ్మ వారి చిత్రపటాలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ మనోజ్ కుమార్ సార్, ప్రిన్సిపాల్ సింధూజ మేడమ్, హెడ్మిస్ట్రెస్ భవిత మేడమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో ఎంతో అందంగా అలంకరించుకొని, చేతుల్లో జెండాలు పట్టుకొని, "జై జగన్నాథ", "జై శ్రీకృష్ణ" నినాదాలతో రథాన్ని ఉత్సాహంగా లాగుతూ భక్తిపారవశ్యంలో పాల్గొన్నారు. ఈ దృశ్యం అక్కడున్న ప్రతి ఒక్కరినీ ఆకటుకుంది. వేడుకల సందర్భంగా విద్యార్థులు జగన్నాథ స్వామిపై భక్తి గీతాలు ఆలపించడంతో పాటు, ఆధ్యాత్మిక నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. చిన్నారుల అమాయక నటన, వారి ఉత్సాహం, భక్తి భావన అందరినీ ఆకట్టుకుని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి విద్యార్థి ఎంతో క్రమశిక్షణతో, ఆనందోత్సాహాలతో కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు జగన్నాథ రథయాత్ర విశిష్టత, చారిత్రక నేపథ్యం, భారతీయ సంస్కృతిలో దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతి సంవత్సరం ఒడిశాలోని పూరీ క్షేత్రంలో జరిగే జగన్నాథ రథయాత్ర ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులను ఆకర్షిస్తుందని, భగవంతుని కరుణ, సమానత్వం, ప్రేమ, సేవాభావానికి ఈ ఉత్సవం ప్రతీక అని తెలియజేశారు. చిన్నారులు కూడా ఆసక్తిగా విని అనేక విషయాలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మనోజ్ కుమార్ సార్ మాట్లాడుతూ, విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలనే కాకుండా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలు, నైతిక గుణాలు కూడా నేర్పించడం పాఠశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. చిన్ననాటి నుంచే మంచి సంస్కారం, భక్తి, పెద్దల పట్ల గౌరవం, దేశ సంస్కృతి పట్ల ప్రేమ పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ సింధూజ మేడమ్ మాట్లాడుతూ, పిల్లల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సమిష్టి భావన పెంపొందించేందుకు ప్రతి పండుగను విద్యాపరమైన కార్యక్రమంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇలాంటి వేడుకలు చిన్నారులకు ఆనందాన్ని పంచడమే కాకుండా మన సంప్రదాయాలను తదుపరి తరాలకు చేరవేసే గొప్ప అవకాశమని పేర్కొన్నారు. హెడ్మిస్ట్రెస్ భవిత మేడమ్ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రతి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటూ తమ ప్రతిభను చాటుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. పాఠశాలలో నిర్వహించే ప్రతి సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమం ద్వారా పిల్లల్లో మంచి వ్యక్తిత్వం, క్రమశిక్షణ, సంస్కారం మరియు సామాజిక బాధ్యత పెంపొందుతుందని అన్నారు. కార్యక్రమం చివర్లో విద్యార్థులకు ప్రసాదం పంపిణీ చేసి, జగన్నాథ స్వామి ఆశీస్సులు అందరికీ కలగాలని ప్రార్థించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో, భక్తి భావనతో, చిన్నారుల సందడి మధ్య జగన్నాథ రథయాత్ర వేడుకలు అత్యంత ఘనంగా, విజయవంతంగా నిర్వహించబడినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమం విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు చిరస్మరణీయమైన అనుభూతిని అందించింది.

# రైతులపై ప్రేమ ఉంటే పదేళ్ల పాలనలో చూపాల్సింది.



**జనసైన్యం సిటి**

బీఆర్ఎస్ నాయకులు రైతుల పేరుతో చేస్తున్న కార్యక్రమాలు రాజకీయ డ్రామాలేనని, పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోని వారు ఇప్పుడు రైతులపై ప్రేమ చూపించడం ప్రజలను మోసం చేసే ప్రయత్నమేనని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు విమర్శించారు. గురువారం సిరిసిల్ల పట్టణం పెద్దూరు జీకే ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల పక్షాన అనేక సంక్షేమ నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం, రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం, ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇటీవల నిర్వహించిన రక్తదాన కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, రక్తదానం చేయడం మంచి విషయమే అయినప్పటికీ దాన్ని రాజకీయ ప్రచారానికి ఉపయోగించడం సమంజసం కాదన్నారు. పదేళ్ల పాలనలో రైతుల సమస్యలను పట్టించుకోని వారు ఇప్పుడు రైతుల కోసం మాట్లాడితే ప్రజలు నమ్మే పరిస్థితి లేదని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విచారణ కొనసాగుతోందని, విచారణ పూర్తయ్యే వరకు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రైతుల సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని, రైతుల ఖాతాల్లో ఆర్థిక సాయం జమ చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని సూర దేవరాజు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తోందని, తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తిప్పికొడుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, బోప్ప దేవయ్య, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ కిరణ్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పోగుల దేవరాజు రెడ్డి నాయకులు మంగ ప్రశాంతు గంభీరావుపేట కిట్టయ్య ప్రశాంత్ తిరుపతి గౌడ్ పాల్గొన్నారు.

# ఉచిత చేప/రొయ్య పిల్లల పథకాన్ని రద్దు చేయొద్దని టిఎంకెఎంకెఎస్ రాష్ట్రవ్యాప్త ఆందోళనలు

**జనసైన్యం సిటి**



ఈ ఏడాది 2026 --27 సం.రము ఉచిత చేప రొయ్య పిల్లల కొనుగోలు కోసం ప్రతి మత్స్య సొసైటీల ఖాతాల్లోనే నగదు జమ చేయాలి, గత 12 సంవత్సరాలుగా మరణించిన 986 మంది మత్స్యకార కుటుంబాలకు చెల్లించాల్సిన ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలని జులై 20న కలెక్టరేట్ల ముందు ధర్నాలు జయప్రదం చేయాలని లెల్లెల బాలకృష్ణ ప్ర.కార్యదర్శి ంవీఖవీఖూ డిమాండ్ చేశారు...కరింనగర్ జిల్లా కేంద్రంలోని ముకుండ గా ఉన్న ముకుందలాల్ మిశ్రా భవన్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్రి శశికళ కరీంనగర్ జిల్లా నాయకులు మాటూరి దేవేందర్, అంకర్ల నగేష్, కుమార్ సౌతాకారి సంపత్ తదితరులు పాల్గొన్నారు....తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది మంది మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీసే విధంగా ప్రభుత్వం ఉచిత చేప/రొయ్య పిల్లల పథకాన్ని రద్దు చేయాలనే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని లెల్లెల బాలకృష్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం (TMKMKS) డిమాండ్ చేశారు....

మత్స్యకారుల న్యాయమైన హక్కుల సాధన కోసం మరియు వారి సమస్యల పరిష్కారం కోసం ఈ నెల జూలై 16 నుండి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉధృత పోరాటాలు నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర కమిటీ స్పష్టం చేసింది.

?ఈ సందర్భంగా సంఘం ముఖ్య నాయకులు మాట్లాడుతూ, మత్స్యరంగంపై ఆధారపడి జీవిస్తున్న పేద కుటుంబాలను ఆదుకోవాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ ఏడాది ఉచిత చేప/రొయ్య పిల్లల కొనుగోలుకు సంబంధించి ఎలాంటి జాప్యం చేయకుండా, నిధులను నేరుగా ప్రతి మత్స్య సొసైటీ ఖాతాలోనే జమ చేయాలని డిమాండ్ చేశారు. దీనివల్ల మధ్యవర్తుల ప్రమేయం, అవినీతి లేకుండా నాణ్యమైన పిల్లలను కొనుగోలు చేసుకునే పూర్తి హక్కు మత్స్యకారులకే లభిస్తుందని వారు పేర్కొన్నారు.

ముఖ్యమైన డిమాండ్లు:

పథకం కొనసాగింపు: ఉచిత చేప/రొయ్య పిల్లల పంపిణీ పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేయకూడదు.

ఖాతాల్లో నగదు జమ:

ఈ ఏడాది కొనుగోళ్లకు గాను ప్రతి మత్స్య సొసైటీ బ్యాంకు ఖాతాలో నేరుగా నిధులు జమ చేయాలి.

గత 12 సంవత్సరాల నుండి మరణించిన 986 మంది మత్స్యకారులు పెండింగ్ ఎక్స్ గ్రేషియా విడుదల చేయాలని డిమాండ్ చేశారు, ప్రమాదవశాత్తు మరియు సహజ మరణం పొంది, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న 986 మంది మత్స్యకారుల కుటుంబాలకు రావాల్సిన ఎక్స్ గ్రేషియా / ఇన్సూరెన్స్ క్లైమ్స్ డబ్బులను వెంటనే విడుదల చేయాలి.

భీమా పెంపు: మత్స్యకారుల జీవిత భద్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రమాద భీమా (ఇన్సూరెన్స్) మొత్తాన్ని 20 లక్షల రూపాయలకు పెంచాలి.

ఆందోళనల కార్యాచరణ ప్రణాళిక:

జూలై 15 నుండి 18 వరకు: రాష్ట్రంలోని అన్ని జిల్లా మరియు మండల కేంద్రాలలో భారీ బైక్ ర్యాలీలు.

విస్తృత ప్రచారం: మత్స్యకారులను చైతన్య పరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా లక్ష (1,00,000) కరపత్రాల పంపిణీ మరియు ప్రచార ఉద్యమం.

జూలై 20న మహాధర్నా: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లా కలెక్టరేట్ల ముట్టడి మరియు భారీ ఆందోళన కార్యక్రమాలు.

రాష్ట్రంలోని మత్స్యకారులు, సొసైటీ సభ్యులు మరియు మత్స్య కార్మికులు అందరూ

ఈ పోరాటంలో పెద్ద ఎత్తున మత్స్యకారులు మత్స్య కార్మికులు పాల్గొని జూలై 20న జరిగే కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని ంవీఖవీఖూ కరీం నగర్ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది.

# 2 లక్షల ఎల్.ఓ.సి అందజేసిన బీజేపీ నేతలు కుంట తిరుపతి, కడార్ల రతన్.



**జనసైన్యం సిటి**

కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఎలగందుల గ్రామానికి చెందిన తడెం రాజయ్య ఆరోగ్య సమస్యలతో బాధపడుతుండగా, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ చేసిన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం స్పందించింది. తడెం రాజయ్య ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ఆయనకు అవసరమైన 'లామినెక్టమీ ఫ్లస్ ఎక్సిషన్' చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి రూ. 2,00,000 (రెండు లక్షల రూపాయలు) మంజూరు చేస్తూ ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఎల్.ఓ.సి జారీ చేసింది. ఈ మేరకు గురువారం రోజున ఈ మంజూరు పత్రాలను కొత్తపల్లి మండలం బీజేపీ అధ్యక్షుడు కుంట తిరుపతి, మాజీ అధ్యక్షుడు కడర్ల రతన్ లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బోనాల నరేష్, నార్ల రాములు తదితరులు బాధితునికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త




బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును

బుకింగ్ చేసుకోవాల్సిన

ఫోన్ నెంబర్

9246966660



**ఆట వేళలు**

ఉదయం 5 గంటల నుంచి

రాత్రి 10 గంటల వరకు







మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం

## గోల్కొండ బోనాలు ఆధ్యాత్మిక సాంస్కృతిక చైతన్యానికి ప్రతీక



**జనసైన్యం సిటి**

తెలంగాణ కుమ్మర్ల గోల్కొండ బోనాల ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జూలై 16వ తేదీ గురువారం నాడు గోల్కొండలో శ్రీశ్రీశ్రీ జగదాంబిక అమ్మవారికి బోనం ధూప దీప నైవేద్యం సమర్పించే కార్యక్రమం జరిగింది. తెలంగాణ కుమ్మర్ల గోల్కొండ బోనాలు ఉత్సవ సమితి నిర్వహించిన కుమ్మర్ల తొలి బోనాల జాతరలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు మాజీ మంత్రి వి .హన్మంతరావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైనా హైదరాబాద్ గోల్కొండ బోనాలుకుమ్మర్లు అమ్మవారికి సమర్పించే కుమ్మర్ల బోనాల పండుగ సమాజంలో ఆధ్యాత్మిక సాంస్కృతిక చైతన్యానికి ప్రతిక అని అన్నారు.అమ్మవారి స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో రాణించేట్లు శక్తి యుక్తులను సంతరించుకోవాలని మహిళా సాధికారిక ద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించే సారదులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.గౌరవ అతిథిగా హాజరైన రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సతీమణి శ్రీమతి భట్టి నందిని మాట్లాడుతూ..అమ్మవారి దీవెనలతో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని కరువు కాటకాలు తీరాలని అన్నారు. అమ్మవారికి తొలి బోనం ఎత్తే కుమ్మర్లు సమాజానికి ఆదర్శంగా నిలవడం గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కుమార సంఘం 880/2014 రాష్ట్ర శాఖ అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం అధ్యక్షులు పత్రికా రచయిత నేదునూరి కనకయ్య అతిథిగాపాల్గొని మాట్లాడుతూ తెలంగాణ కుమ్మర్ల సామాజిక సాంస్కృతిక ఆధ్యాత్మిక కుమ్మరి వృత్తి నైపుణ్యం కళావైభవాన్నీ చాటడంలో బోనాలు ప్రముఖ పాత్ర వహిస్తాయని అనాదిగా గోల్కొండలో అమ్మవారికి కుమ్మరికొండలో (మట్టికుండలో) అన్నం వండి కుమ్మర్లు అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారు. మట్టికుండలో బోనం శ్రేష్ఠమైనదని. శాస్త్రీయతకు పర్యావర పరిరక్షణకు ప్రజారోగ్య రక్షణకు దోహద పడుతుందని అన్నారు. తెలంగాణ కుమ్మర్ల గోల్కొండ బోనాలు ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర కుమ్మర ఆత్మగౌరవ భవన్ ఉపాధ్యక్షులు కొల్లూరు అనిల్ కుమార్ మాట్లాడుతూ కుండ సమాజంలో శుభ కార్యక్రమాలకు దర్శనమని "ప్రకృతే పరమాత్మ "అని ప్రకృతిలోని మట్టితో తయారు చేసిన కుండలోనే అమ్మవారికి భోజనం నైవేద్యంగా సమర్పించడం వల్ల శుభాలు కలుగుతాయన్నారు .తెలంగాణ కుమ్మర్ల గోల్కొండ బోనాల ఉత్సవ సమితి కోశాధికారి దామ సత్యనారాయణ మాట్లాడుతూ కుమ్మర్లను గ్రామ దేవాలయాల్లో పూజారుగా నియమించి ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కుమ్మర్ల గోల్కొండ బోనాలు ఉత్సవ సమితి కమిటీ చైర్మెన్ శ్రీ ఆర్ కుమార్ అధ్యక్షులు ఆర్ విజయ కుమార్ ప్రేమ కుమార్ ఉపాధ్యక్షులుప్రధాన కార్యదర్శి కొల్లూరి అనిల్ కుమార్ ఉపాధ్యక్షులు కాకులారం శంకర్ రావులకొల్లు ప్రకాష్ కుమ్మరి నరసింహులు శ్రీ సిలివేరు లాలయ్య సహాయ కార్యదర్శి కుమ్మరి రామచంద్రయ్య ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చంద్రమోహన్ రావులకొల్లు రాంకుమార్ దామా నంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## కరినగరం జగన్నాథ రథయాత్రలో పాల్గొని భక్తిసాగరం మునిగిన భక్తకోటి



**జనసైన్యం సిటి**

కరినగరం పురవీధుల్లో నిర్వహించిన జగన్నాథ రథయాత్ర మహోత్సవానికి భక్తుల నిండి అపూర్వ స్పందన కనిపించడం హర్షణీయం అని డాక్టర్ నరహరి ప్రభూజీ అన్నారు. ఈ రోజు మధ్యాహ్నం మహాశక్తి దేవాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభమైన రథోత్సవంలో పిల్లలు, యువత, పెద్దలు, స్త్రీలు అధికసంఖ్యలో పాల్గొని పరమానంద భరితులు అయ్యారు. కరినగరం రోడ్లన్నీ జనాలతో నిండి పోయాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంఎల్ఏ గంగుల కమలాకర్, మేయర్ కె. శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునిల్ రావు, కార్పొరేటర్లు బోయిన్‌పల్లి ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి తదితరులు రథయాత్రలో పాల్గొని హారతి స్వీకరించారు. ఈ యాత్ర మార్గమధ్యంలో సీపీ గౌస్ ఆలమ్ కూడా పాల్గొని పూజలు నిర్వహించారు. జగన్నాథుడి కీర్తనలు, భజనలు, కోలాటాలు, ఒగ్గుడోలు కళాకారుల ప్రదర్శనలు, విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. ఇస్కాన్ టెంపుల్ కరినగరం భాద్యుల నేతృత్వంలో జగన్నాథ రథయాత్ర కమిటీ చేసిన ఏర్పాట్లకు అశేష భక్తులు రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. కమిటీ అధ్యక్షులు కన్న కృష్ణ, డాక్టర్. ఎల్ రాజభాస్కర్ రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి, కొమురవెల్లి వెంకటేశం, రాళ్లబండి గోపాల్ రెడ్డి తదితరులు యాత్రలో భక్తులకు అండగా నిలిచారు. వైశ్యభవన్‌లోకి చేరిన రథయాత్ర ముగింపు సందర్భంగా ప్రవచనాలు, సంకీర్తనలు, భజనలు, సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం 1008 ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం జగన్నాథుడి సన్నిధిలో మహా అన్నప్రసాద వితరణ జరిగింది.





## రాష్ట్ర స్థాయి పోటీలలో పారమిత విద్యార్థి ప్రతిభ

**జనసైన్యం సిటి**



స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న మత్స శ్రీముఖి రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలో అద్భుత ప్రతిభ కనబరచి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న దని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజి తెలిపారు. ఇటీవల హైదరాబాద్ నగరంలో "సిప్ అబాకస్ " సంస్థ వారి ఆద్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలో రాష్ట్ర వ్యాప్తంగా 3200 మంది విద్యార్థులు పాల్గోనగా పారమిత ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న మత్స శ్రీ ముఖి అత్యుత్తమ ప్రతిభ కనబరచి 11 దశలలో ( లెవల్ లో ) అసాధారణ నైపుణ్యంతో అద్భుత ప్రతిభ కనబరచి ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది.

ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరచిన శ్రీముఖిని పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు మరియు పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు. ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్ సమన్వయకర్తలు ప్రత్యేకంగా అభినందించారు.

## సమాజ మార్పు కోసం ప్రాణాలు అర్పించిన అమరుడు కామ్రేడ్ రాయల చంద్ర శేఖర్



**జనసైన్యం సిటి**

మోడీ ప్రభుత్వం ఫాసిజం కు వ్యతిరేకంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తోకల రమేష్ అధ్యక్షతన గోదావరిఖని పార్టీ కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ CCC చైర్మన్, కేంద్ర కమిటీ నాయకులు రాయల చంద్రశేఖర్ రెండవ వర్ధంతి సభ జరిగినది. ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ, కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్( రవన్న )మొదటి శ్రేణికి చెందినవారు. వారి పెదనాన్న రాయల వెంకటనారాయణ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు.రవన్న తమ్ముడు చంద్రశేఖర్ వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని నూతన విప్లవానికి అంకితమయ్యారు. చంద్రశేఖర్ డిగ్రీ చదువుతున్న సందర్భంలో దేశంలో ఎమర్జెన్సీ రావడంతో అజ్ఞాత జీవితంలో పనిచేశారు. ఎమర్జెన్సీ అనంతరం ఇల్లందు మహబూబాబాద్ వరంగల్ హైదరాబాద్ అనేక ప్రాంతాలలో డివిజన్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు పార్టీ రైతు సంఘం జాతీయ నాయకులుగా విప్లవ ప్రస్థానాన్ని కొనసాగించారు. అతివాద..మితవాద పందకు వ్యతిరేకంగా సిద్ధాంత పోరాటం చేశారు.నేడు మారిన..మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రజా పందా సరైన మార్గం అని ఎంచుకున్నారు.నమ్మిన సిద్ధాంతం కొరకు చివరి వరకు నిలిచారు. చంద్రశేఖర్ ఆశయాన్ని లక్ష్యాన్ని నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు తోకల రమేష్ ఈసంపల్లి రాజేందర్ ఆడెపు శంకర్ గొల్లపల్లి చంద్రయ్య కోడిపుంజుల లక్ష్మీ మార్త రాధ క్క ఎనగల రాజేశ్వర్ కాల్వల రాయమల్లు.

## తెలంగాణ రక్షణ సేన పార్టీ మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జీగా చెన్నమల్ల చైతన్య



**జనసైన్యం సిటి**

తెలంగాణ ఉద్యమంలో శాతవాహన యూనివర్సిటీ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం క్రియాశీలకంగా పనిచేసి, ఉద్యమంలో కేసులు ఎదుర్కొని, ప్రాణత్యాగానికైనా సిద్ధపడి పోరాడిన నన్ను గుర్తించి ఈ గౌరవప్రదమైన బాధ్యతను అప్పగించడం నాకు ఎంతో ఆనందాన్ని, గర్వాన్ని కలిగించింది.తెలంగాణ రక్షణ సేన పార్టీ సామాజిక తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పార్టీ. అలాంటి పార్టీ ఉద్యమకారుడైన నాపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించడం నాకు మరింత బాధ్యతను పెంచింది. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజల మధ్య నిరంతరం ఉంటూ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాల సాధన కోసం అంకితభావంతో పనిచేస్తాను.గౌరవనీయులు కవితక్క రూపొందించిన పంచజన్య సూత్రాలను మానకొండూరు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తాను. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, మానకొండూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధినే నా ధ్యేయంగా ముందుకు సాగుతాను.కరీంనగర్ నగరానికి అత్యంత సమీపంలో ఉన్నప్పటికీ మానకొండూరు నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడింది. గత, ప్రస్తుత ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా అనేక సమస్యలు పేరుకుపోయాయి. ప్రజల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రక్షణ సేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుంది. కవితక్క నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను.నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితక్క గారికి మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే నన్ను ప్రేమాభిమానాలతో అభినందించిన మానకొండూరు నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలందరికీ పేరుపేరునా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి కార్యకర్తలు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లింగంపల్లి నాగరాజు, సల్మా, అతహర్, జైపాల్ రెడ్డి, అంజయ్య, గౌతమి, మల్లేశం, రమేష్ గౌడ్, శ్రీనివాస్, రాకేష్, నాగరాజు, రమేష్, పవన్, రామ్ చరణ్, ప్రభాస్ తదితర రాష్ట్ర, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీఈవో చైతన్య జైనీ



**జనసైన్యం సిటి**

కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారిగా (డీఈవో) నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైతన్య జైనీ గురువారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను ఆమె ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ విద్యా కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు ఇన్‌చార్జి డీఈవోగా విధులు నిర్వహించిన విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# సోనమ్ వాంగ్‌చుక్ మరో పొట్టి శ్రీరాములు కానున్నారా?



డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్.

భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో నిరాహార దీక్ష అనేది కేవలం నిరసన రూపం మాత్రమే కాదు; అధికార వ్యవస్థ స్పందించనప్పుడు చివరి నైతిక ఆయుధంగా మారిన మార్గం కూడా. మహాత్మా గాంధీ నుంచి పొట్టి శ్రీరాములు వరకు అనేక మంది తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజల ఆకాంక్షలను దేశం ముందు ఉంచారు.

ఇప్పుడు పర్యావరణ పరిరక్షణ, హిమాలయ ప్రాంతాల భద్రత, స్థానిక ప్రజల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ వంటి అంశాలపై సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరసన కూడా అదే సంప్రదాయంలో చర్చకు వచ్చింది. అదే సమయంలో దేశవ్యాప్తంగా యువతలో చర్చనీయాంశంగా మారిన "కాక్రోచ్ జనతా పార్టీ" ఉద్యమం కూడా విద్యా వ్యవస్థ, ప్రభుత్వ జవాబుదారీతనం, ప్రజాస్వామ్య హక్కులపై ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ రెండు అంశాలు వేర్వేరుగా కనిపించినా, వాటి మూలంలో ప్రభుత్వ స్పందన, ప్రజాస్వామ్య విలువలు, పౌరుల హక్కులే ఉన్నాయి.

సోనమ్ వాంగ్‌చుక్ సాధారణ రాజకీయ నాయకుడు కాదు. విద్యా సంస్కరణలు, లడఖ్ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రంగాల్లో ఆయన చేసిన కృషికి జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు ఉంది. ఆయన ప్రధానంగా లడఖ్ ప్రాంతానికి రాజ్యాంగపరమైన రక్షణలు, పర్యావరణాన్ని కాపాడే విధానాలు, స్థానిక ప్రజలకు నిర్ణయాధికారం కల్పించాలని కోరుతున్నారు. ఈ డిమాండ్లలో దేశ విభజన, హింస, రాజ్యాంగ వ్యతిరేకత ఏదీ లేదు. ఇవి రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కుల పరిధిలోనే ఉన్నాయి. అలాంటి డిమాండ్లను సీరియస్‌గా తీసుకుని చర్చించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.

అయితే, ప్రభుత్వం సంభాషణ కంటే మౌనాన్ని, స్పందన కంటే ఆలస్యాన్ని ఎంచుకుంటే పరిస్థితులు మరింత క్లిష్టమవుతాయి. చరిత్ర చెబుతున్న ఒక ముఖ్యమైన పాఠం ఏమిటంటే, న్యాయమైన ప్రజా డిమాండ్లను ఎక్కువకాలం నిర్లక్ష్యం చేయడం చివరికి రాజకీయ, సామాజిక సంక్షోభాలకు దారితీస్తుంది. పొట్టి శ్రీరాములు కూడా ప్రారంభంలో అధికారుల నిర్లక్ష్యాన్నే ఎదుర్కొన్నారు. ఆయన మరణం తర్వాతే ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు కేంద్రం అంగీకరించింది. అలాంటి విషాదకర పరిస్థితి మళ్లీ పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

అయితే, ప్రతి నిరాహార దీక్ష పొట్టి శ్రీరాములు ఘటనలా ముగుస్తుందని ముందే నిర్ధారించడం సరైంది కాదు. ప్రజాస్వామ్యంలో సంభాషణ ద్వారా పరిష్కారం సాధ్యమనే ఆశను నిలబెట్టడం కూడా అంతే అవసరం.

ఇక కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమం లేవనెత్తుతున్న ప్రశ్నలూ చర్చకు అర్హమైనవే. విద్యా విధానాలు, పరీక్షల నిర్వహణ, పారదర్శకత, విద్యార్థుల భవిష్యత్తు వంటి అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రజాస్వామ్య హక్కు. కేంద్ర విద్యాశాఖ మంత్రి తన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించడం లేదని భావించి రాజీనామా కోరడం కూడా రాజకీయ అభిప్రాయ వ్యక్తీకరణలో భాగమే. ఒక మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం నేరం కాదు. అది ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు, పౌర సమాజం, విద్యార్థి సంఘాలు తరచుగా వినిపించే రాజకీయ డిమాండ్. అలాంటి డిమాండ్లను చట్టవిరుద్ధ చర్యలుగా కాకుండా ప్రజాస్వామ్య చర్చలో భాగంగా చూడాలి.

అయితే, ఏ ఉద్యమాన్నైనా అంచనా వేయాలంటే దాని డిమాండ్ల న్యాయబద్ధతతో పాటు, నిరసన పద్ధతులు కూడా రాజ్యాంగబద్ధంగా, శాంతియుతంగా ఉన్నాయా అనే అంశాన్ని కూడా పరిశీలించాలి. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం ప్రశ్నలకు సమాధానం చెప్పాలి; అదే సమయంలో ఉద్యమాలు కూడా శాంతియుత మార్గాలను అనుసరించాలి. ఇరువైపులా రాజ్యాంగబద్ధ బాధ్యతలు ఉన్నాయి.

ప్రభుత్వం విమర్శలను దేశద్రోహంగా లేదా రాజకీయ కుట్రగా చిత్రీకరించే ధోరణి పెరిగితే ప్రజాస్వామ్య సంస్కృతి బలహీనపడుతుంది. ప్రజల నుంచి వచ్చే ప్రతి అసమ్మతిని వినడం, వాస్తవాలను పరిశీలించడం, అవసరమైతే విధానాలను సవరించడం పరిపక్వ ప్రజాస్వామ్య లక్షణం. నిరసనలను అణచివేయడం తాత్కాలికంగా సమస్యను దాచిపెట్టవచ్చు; కానీ మూల కారణాలను పరిష్కరించదు.



ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సోనమ్ వాంగ్‌చుక్‌తోనూ, సంబంధిత ఉద్యమ ప్రతినిధులతోనూ ప్రత్యక్ష చర్చలు ప్రారంభించడం సముచితం. అదే విధంగా విద్యా వ్యవస్థపై వస్తున్న విమర్శలను కూడా స్వతంత్రంగా సమీక్షించి, అవసరమైతే పరిపాలనా బాధ్యతలను నిర్ధారించే చర్యలు తీసుకోవాలి. ప్రజాస్వామ్యంలో విశ్వాసం పెరగాలంటే ప్రభుత్వం జవాబుదారీతనం చూపించాలి; ఉద్యమాలు శాంతియుతంగా కొనసాగాలి; సమాజం వాస్తవాల ఆధారంగా చర్చించాలి.

చివరికి, ఒక ప్రజాస్వామ్య దేశ బలం ప్రజలు ప్రభుత్వాన్ని ఎంతగా ప్రశ్నించగలుగుతున్నారన్న దానిలోనూ, ప్రభుత్వం ఆ ప్రశ్నలకు ఎంత సంయమనంతో, పారదర్శకంగా స్పందిస్తుందన్న దానిలోనూ ఉంటుంది. వ్యక్తుల ప్రాణాలు పణంగా పెట్టే పరిస్థితి ఏర్పడకముందే సంభాషణ, సంప్రదింపులు, రాజ్యాంగబద్ధ పరిష్కారాల ద్వారా సమస్యలను పరిష్కరించడం ఏ ప్రభుత్వానికైనా అత్యున్నత బాధ్యత. అదే ప్రజాస్వామ్యానికి నిజమైన గౌరవం.

## కన్నెపల్లి పంపు హౌస్ ఆన్ చేయకుండా రైతులకు అన్యాయం చేస్తున్నారు



**జనసైన్యం సిటి**

కన్నెపల్లి పంపు హౌస్ ఆన్ చేయకుండా తెలంగాణ కు గుండకాయలగా ఉన్న mmr ప్రాజెక్ట్ లో నుండి రైతులకు నీళ్ళు వదలకుండా అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కి తొందరలోనే బుద్ధి చెబుతారు...మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు...

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం జరిగింది నీళ్ళు నిధులు నియామకాలు అని అందరికీ తెలిసిన విషయం దాన్ని దృష్టిలో ఉంచుకుని గత brs పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు అలాగే mmr ప్రాజెక్ట్ తో పాటు నీటిని లిఫ్ట్ చేయడం కోసం పంపు హౌస్ లను ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రంలో తాగు నీటికి సాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతన్నలకు అన్ని విధాలుగా అండగా ఉన్న పార్టీ brs పార్టీ అని ఈ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలములోని పొత్తూరు గ్రామం లోని బ్రిడ్జి పై brs పార్టీ ఇచ్చిన మహా ధర్నా పిలుపు మేరకు ఇల్లంతకుంట తో పాటు బోయినపల్లి మండల పరిధిలోని గ్రామాలనుంచి భారీగా రైతులు తరలివచ్చారు mmr ప్రాజెక్ట్ నుండి రైతులకు వెంటనే నీటిని విడుదల చేయాలని బ్రిడ్జి పై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు తో పాటు ఇల్లంతకుంట మండల brs పార్టీ అధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి...మాజీ ప్రజా ప్రతినిధులు రాజారెడ్డి మల్లాపూర్ మాజీ ఎంపీటీసీ గీతా రెడ్డి తో పాటు పొత్తూరు గ్రామ సర్పంచ్ పట్నం అశ్వినీ శ్రీనివాస్ తో పాటు మండలంలోని ఎతీం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని మహా ధర్నా ను విజయ వంతం చేశారు వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత brs పాలనలో నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతన్నలకు అన్ని రకాలుగా ప్రభుత్వం నుంచి రైతు బంధు పథకాలు నీటిని సకాలంలో విడుదల చేసి రైతన్నలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన రైతన్నలకు ఎలాంటి ప్రయోజనాలు లేవని లేదని కనీసం కన్నెపల్లి పంపు హౌస్ నుండి మిడ్ మానేరు ప్రాజెక్టు లోకి నీరు శీఅ చేసి ఎఎతీ లోకి నీళ్ళు వదిలి తే mmr ప్రాజెక్ట్ నుండి ఇల్లంతకుంట గన్నేరువరం బోయినపల్లి బెజ్జంకి రైతుల కోసం నీటిని విడుదల చెయ్యాలని బిందలతో మహిళలు ఈ రోజు రావడం జరిగింది అని ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ అన్నారు ఇప్పటికైనా కన్నెపల్లి పంపు హౌస్ ఆన్ చెయ్యాలని తద్వారా mmr ప్రాజెక్ట్ నుండి రైతులకు వెంటనే నీటిని విడుదల చేయాలని కోరారు ఈ సందర్భంగా భారీగా ట్రాఫిక్ జామ్ కావడం తో భారీగా వాహనాలు నిలిచి పోయాయి దాంతో ధర్నాలో కూర్చున్న నాయకులను ధర్నా విరమించాలని కోరగా మా రైతులకు న్యాయం జరిగేంతవరకు ధర్నా విరమించ ప్రసక్తే లేదని తెలుపడం తో అక్కడే ఉన్న ఇల్లంతాకుంట. బోయినపల్లి.తంగాళ్లపల్లి కి చెందిన si లు పోలీసు సిబ్బంది అందరూ వారిని లేపి భారీగా నిలిచి పోయిన వాహనాలను ట్రాఫిక్ జామ్ లేకుండా పునరుద్ధరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎతీం పార్టీ జిల్లా మండల మరియు గ్రామాలకు చెందిన ఎతీం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎం జె పి గురుకులాలాలకు ప్రక్క భవనాలు నిర్మించాలి



**జనసైన్యం సిటి**

హుజురాబాద్ నియోజకవర్గం లోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల విద్యాసంస్థలకు పక్కాభవనాలు నిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున హుజురాబాద్లో ఉన్న బాలికల గురుకుల పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ నియోజవర్గంలో సైదాపూర్, వీణవంక మండలాల కేటాయించిన బీసీ గురుకుల పాఠశాల పక్కా భవనాలు హుజురాబాద్ కేంద్రానికి మార్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గురుకుల విద్యాసంస్థలను అభివృద్ధి చేస్తామని మాటలకే పరిమితం అవుతున్నారని, ఆచరణలో విఫలం అవుతున్నారన్నారు. బాలికల గురుకుల పాఠశాలలో కరెంటు సమస్య ఉందని, బయట వైర్లు ఉండడం వల్ల విద్యార్థులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. తరగతి గదులు లేక వరండాలో క్లాసులు నిర్వహిస్తున్నారని, వెంటనే తరగతి గదులు నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. 465 మంది విద్యార్థులతో ఈ గురుకుల పాఠశాల నడుస్తుందని, ప్రతి సంవత్సరం మంచి మార్కులతో విద్యార్థినిలు ఉత్తీర్ణులు అవుతున్నారు. పాఠశాల చుట్టుపక్కల ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు.గతంలో ఇరిగేషన్ శాఖలో ఉన్నటువంటి ఈ పాత బిల్డింగ్ విద్యార్థులకు అసౌకర్యంగా ఉందని అన్నారు. ఇక్కడ పక్క భవనాలు లేకపోవడం వల్ల ఇక్కడి కళాశాలల ను వేరేచోట అద్దె భవనాలు తీసుకొని తరగతులు నిర్వహిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ గురుకుల పాఠశాలకు పక్క భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలో పనిచేసే ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ పర్మనెంట్ చేయాలన్నారు. పైన పేర్కొన్న సమస్యలన్నీ ప్రభుత్వం పరిష్కరించాలని లేనియెడల భూవీ పార్టీ ఆధ్వర్యంలో పసలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల శంకర్, మండల కమిటీ సభ్యులు ప్రతాప శ్రీనివాస్, ఇమ్మడి దేవయ్య, కొంకటి చంద్రయ్య, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్, పట్నం జిల్లా నాయకులు సతీష్, అజ్జు, కుమార్, శ్రీకాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ జగదాంబ మహంకాళి అమ్మవారికి ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రులు




ఆషాఢ మాస బోనాల ప్రారంభోత్సవాల సందర్భంగా లంగర్ హౌస్ చౌరస్తా లో శ్రీశ్రీశ్రీ గోల్కొండ జగదాంబ మహంకాళి అమ్మవారికి ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రులు పొన్నం ప్రభాకర్ , కొండా సురేఖ..

పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు , ఎమ్మెల్యే దానం నాగేందర్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ , మధుయాష్కి గౌడ్, కార్పొరేషన్ చైర్మన్ లు మెట్టు సాయి కుమార్,నూతి శ్రీకాంత్ గౌడ్, కాల్వ సుజాత,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు , జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా,ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల చంద్రశేఖర్, ఇతర ముఖ్య నేతలు

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..

తెలంగాణ ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా ఆషాఢ మాసం లో తొలి బోనం శ్రీశ్రీశ్రీ గోల్కొండ జగదాంబ మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది

అందరికీ గోల్కొండ జగదాంబ మహంకాళి అమ్మవారి బోనాల సందర్భంగా శుభాకాంక్షలు..గోల్కొండలో ప్రారంభమయ్యే బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. అమ్మవారికి భక్తులు సమర్పించే బోనం కేవలం నైవేద్యం మాత్రమే కాదు.. అది మన భక్తికి, విశ్వాసానికి, కృతజ్ఞతకు నిదర్శనం. తెలంగాణ ఆత్మను ప్రపంచానికి చాటిచెప్పే గొప్ప సంస్కృతిక ఉత్సవం బోనాలు. ఈ పవిత్రమైన సందర్భంలో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నాను...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేసింది. బోనాల ఉత్సవాల్లో భాగంగా 21 న బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం.

ఆగస్టు 2 శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారు..ఆగస్టు 9 లాలాదర్వాజ సింహవాహిని అమ్మవారి బోనాలు ,వివిధ ప్రాంతాల్లో బోనాలు జరుగుతాయి..బోనాల పండుగ సందర్భంగా ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది.

3 వేల దేవాలయాలకు నిధులు కేటాయించుకున్నాం..

ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకోవాలి. బోనాల పండుగ అంటే హైదరాబాద్ లో ఒక కుటుంబ సమేతంగా కలిసి చేసుకునేది..

## కనకాల కట్ట మైసమ్మ అమ్మవారికి తొలి బోనం సమర్పించిన మంత్రులు



**జనసైన్యం సిటి**

ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా లోయర్ ట్యాంక్ బండ్ వద్ద కుమ్మర్ల తొలి బోనం కార్యక్రమంలో భాగంగా కనకాల కట్ట మైసమ్మ అమ్మవారికి పూజలు చేసి తొలి బోనం సమర్పించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ..

కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, ఈర్లపల్లి శంకర్, కార్పొరేషన్ చైర్మన్ లు మెట్టు సాయి కుమార్, మల్రెడ్డి రాంరెడ్డి, జాజుల శ్రీనివాస్ గౌడ్,ఇతర ముఖ్య నేతలు

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..

కుమ్మర్ల తొలి బోనం సందర్భంగా లోయర్ ట్యాంక్ బండ్ వద్ద కనకాల కట్ట మైసమ్మ వద్ద బోనం సమర్పించడం జరిగింది

బోనాలు అంటేనే కుండ అటు ప్రకృతిని ,ఇటు వృత్తిని కాపాడే విధంగా బోనాలు కుండల తో అమ్మవారికి సమర్పించాలి

కుమ్మర్లు అంతా మట్టి కుండ బోనాలు వాడాలని అమ్మవారికి బోనాలు సమర్పించారు..మట్టి బోనం సంప్రదాయం శాస్త్రీయం...అందరూ మట్టి బోనాలు వాడాలని విజ్ఞప్తి చేస్తున్న మన ప్రభుత్వం సంప్రదాయ వృత్తులను పరిరక్షిస్తూ, కళాకారులను ప్రోత్సహించే దిశగా అనేక చర్యలు చేపడుతోంది. సంప్రదాయ వృత్తులు నిలబడితేనే మన సంస్కృతి, వారసత్వం నిలుస్తాయి. కుమ్మరి వృత్తికి మరింత ప్రోత్సాహం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది. బోనాలు కేవలం ఒక పండుగ కాదు. ఇది తెలంగాణ ప్రజల ఐక్యతకు, భక్తికి, సంస్కృతికి ప్రతీక. కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా అందరూ కలిసి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచే మహోత్సవం. అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్రమంతా మంచి వర్షాలతో పాడి పంటలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్న..

## తిప్పయ్యపల్లిలో భూభారతి భూసర్వే-రీసర్వేపై అవగాహన సదస్సు



కొడిమ్యాల, జన సైన్యం న్యూస్.

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిప్పయ్యపల్లి గ్రామంలో భూభారతి భూసర్వే--రీసర్వే కార్యక్రమంపై గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు రైతులకు రీసర్వే ప్రక్రియ,దాని ప్రయోజనాలు,ఆధునిక సాంకేతికత వినియోగంపై వివరించారు. రీసర్వే ద్వారా గ్రామంలోని భూ వివాదాలు, హద్దుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. జియో కోఆర్డినేట్స్ ఆధారంగా ఖచ్చితమైన భూ హద్దులను నిర్ధారించి, ప్రతి రైతుకు ఎల్.పీ.ఎం.మ్యాపులు రూపొందించనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి రైతులు, గ్రామ ప్రజలు పూర్తి సహకారం అందించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్, గ్రామ సర్పంచ్ లాగేలా రాజేశం గౌడ్, మండల సర్వేయర్ తిరుపతి, గిర్దావర్ తిరుపతి , గ్రామ పాలనా అధికారి అలీం, గ్రామపంచాయతీ కార్యదర్శి, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.